తెలంగాణ భవన్‌లో శనివారం మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, పార్టీ నేత శుభప్రద్‌పటేల్, వికారాబాద్ నియోజకవర్గ నాయకులు

రేవంత్.. ఐరన్‌లెగ్ సీఎం!

మొదటిపేజీ తరువాయి...

అభివృద్ధి, భవిష్యత్తు గురించి తామిద్దరి ఆలోచనలు దాదాపు ఒకేరకంగా ఉన్నాయని అన్నారు. సంవత్సరంలోపే కాంగ్రెస్ పార్టీ దగా కోరు నైజాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకున్నారని చెప్పారు. తెలంగాణ ప్రజలు తిడుతున్న తిట్లు రేవంత్‌రెడ్డి వింటే తట్టుకోలేరని, ప్రభుత్వంపై ప్రజలు చాలా కోపంగా ఉన్నారని, కాంగ్రెస్ నేతలు నాయకులు ప్రజల్లోకి వెళ్తే కొడతారని అన్నారు. తమకు అధికారం లేకపోయినా, అర్ధ రూపాయి డబ్బులు ఇవ్వకపోయినా, 400 కిలోమీటర్లు కేసీఆర్ మీద ప్రేమతో హైదరాబాద్ వచ్చిన సోదర సోదరీమణులకు ఏమిచ్చి రుణం తీర్చుకోగలమని అన్నారు. అప్పుడప్పుడు సూర్యుడు కూడా మబ్బుల చాటుకు వెళ్తాడని.. కేసీఆర్ తప్పకుండా తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తంచేశారు. తెలంగాణభవన్‌లో శనివారం వేర్వేరుగా నిర్వహించిన సిర్పూర్ కాగజ్‌నగర్, వికారాబాద్ నియోజకవర్గాల పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, పార్టీ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, నాగేందర్‌గౌడ్, శుభప్రద్‌పటేల్‌తో కలిసి కేటీఆర్ మాట్లాడారు. ప్రజలు తిడుతున్న తిట్లకి రేవంత్‌రెడ్డి కాకుండా మరొకరు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారని తెలిపారు. ఇంత దుర్మార్గమైన పాలన చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కు ఏమున్నదో ఆలోచించుకోవాలని అన్నారు. తెలంగాణ నలుమూలలా కాంగ్రెస్ పార్టీకి తీవ్ర వ్యతిరేకత నెలకొన్నదని చెప్పారు.

కాగజ్‌నగర్ నియోజకవర్గ నేతల సమావేశంలో ఉల్లాసంగా కేటీఆర్, ప్రవీణ్‌కుమార్

అడ్డగోలు హామీలతో అధికారంలోకి

ఆరు గ్యారెంటీలని అడ్డమైన హామీలు ఇచ్చి రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి పుణ్యాన మరో 15 ఏండ్ల వరకు తెలంగాణలో ఓట్లు అడిగే పరిస్థితిలో కాంగ్రెస్‌కు ఉండదని చెప్పారు. మరో 10-15 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నదని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంలో ఆరు జెట్పీడీసీ స్థానాల్లో గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామని చెప్పారు. టికెట్ ఎవరికి వచ్చినా అందరూ కలిసికట్టుగా పనిచేసే గులాబీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల్లో బీఆర్ఎస్‌కు అనుకూలమైన వాతావరణం ఉన్నదని చెప్పారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని తెలిపారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల గుండెల్లో ఉన్నదని చెప్పారు. వికారాబాద్ నియోజకవర్గంలోని ఆరు మండలాలు, ఒక మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరేసి మన సత్తా చూపించాలని సూచించారు. సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకొని గెలుపు గుర్రాలకు టికెట్ ఇచ్చేలా మెతుకు ఆనంద్ చూడాలని, అసంతృప్తులను బుజ్జగించాలని దిశానిర్దేశం చేశారు. వికారాబాద్ జిల్లా పరిషత్, అన్ని మండల పరిషత్‌ల మీద గులాబీ జెండా ఎగరవేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

140 ఎకరాల కోసం

450 మంది పోలీసుల పహారా

కొడంగల్‌లోని ఒక ఊరికి 140 ఎకరాల భూముల కోసం 450 మంది పోలీసులను సీఎం రేవంత్‌రెడ్డి పంపించారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణలో పేదవాళ్ల ఇండ్లను, ఉపాధి కల్పిస్తున్న దుకాణాలను ఈ ప్రభుత్వం కూల్చుతున్నదని మండిపడ్డారు. పదేండ్లపాటు తెలంగాణలో పేదవాళ్ల గురించి ఆలోచించి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కేసీఆర్ అమలుచేశారని గుర్తుచేశారు. 'సిర్పూర్ కాగజ్‌నగర్‌తో నాకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నది. 2009లో శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో పది సీట్లు మాత్రమే టీఆర్ఎస్ గెలవగా.. సిర్పూర్ కాగజ్‌నగర్‌లో కూడా గులాబీ జెండా ఎగిరింది. కాగజ్‌నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేసిన. ముంబై, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి పలు కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ప్రారంభించుకున్నం' అని కేటీఆర్ గుర్తుచేశారు.

నోరు మెదపని ఎంపీలు

ఎనిమిది మంది చొప్పున కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి గెలిచారని, కానీ వారు రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని కేటీఆర్ మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్రం చెప్పినా.. ఒక్క కాంగ్రెస్, బీజేపీ కూడా ఎంపీ నోరు మెదపలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. లోక్‌సభలో గులాబీ దండు ఉండుంటే కేంద్రంతో కొట్లాడేదని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గురుకులబాట పట్టడంతో ప్రభుత్వం వాటి పరిస్థితులపై స్పందించిందని చెప్పారు. కానీ, గురుకులాల పరిస్థితులు ఇంకా మారలేదని, విద్యార్థుల ఆత్మహత్యలు, అధ్వాన పరిస్థితులు అట్లాగే కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

రేవంత్‌ను పొట్టుపొట్టు తిడుతున్నరు

సీఎం రేవంత్‌రెడ్డి సూచనలతోనే స్పీకర్ గడ్డం ప్రసాద్ సభ నడిపిస్తున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మైక్ ఇవ్వడం లేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని పుట్‌బాల్ ఆడుతున్నామని తెలిపారు. 100శాతం రుణమాఫీ జరిగిందని ఏ ఒక్క ఊర్లోనైనా రైతులు చెప్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలోనే చెప్పానని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అదే మాటకు కట్టుబడి ఉన్నానని, 25 శాతం కూడా రాష్ట్రంలో రుణమాఫీ కాలేదని స్పష్టంచేశారు. అందుకే తెలంగాణ వ్యాప్తంగా రైతులంతా రేవంత్‌రెడ్డిని పొట్టుపొట్టు తిడుతున్నారని, సెక్యూరిటీ లేకుండా ఆయన గ్రామాలకు పోతే రైతులు దంచి కొట్టేలాగా ఉన్నారని చెప్పారు.

మహేందర్‌రెడ్డి వెన్నుపోటుతోనే ఓటమి

పట్నం మహేందర్‌రెడ్డి వెన్నుపోటు కారణంగానే వికారాబాద్‌లో ఎమ్మెల్యేగా మెతుకు ఆనంద్ ఓడిపోయారని కేటీఆర్ పేర్కొన్నారు. మోసగాళ్లంతా పార్టీ నుంచి వెళ్లిపోయారని, ఇప్పుడు నికార్సైన కార్యకర్తలు, నాయకులు మాత్రమే ఉన్నారని చెప్పారు. మెతుకు ఆనంద్ నిజాయితీగల వ్యక్తి అని, అవినీతి మురికి అంటనివారని అన్నారు. రెండుసార్లు గెలిపించిన వికారాబాద్ ప్రజల రుణం తీర్చుకునే ప్రయత్న బీఆర్ఎస్ చేసిందని, వికారాబాద్ జిల్లా కావాలనే ఐదు దశాబ్దాల కలను నిజం చేశామని గుర్తుచేశారు. వికారాబాద్‌కు ఒక మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజ్ ఇచ్చింది కేసీఆరేనని స్పష్టంచేశారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 90 శాతం పూర్తయిందని, కాంగ్రెస్ నాయకుల వేసిన కేసుల వల్లే కొన్ని పనులు మిగిలిపోయాయని విమర్శించారు. నార్లాపూర్ దగ్గర ఒక పంపును కేసీఆర్ ప్రారంభించారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే వికారాబాద్ గ్రామాలకు సాగునీరు అందుతున్నదని, కాంగ్రెస్ నాయకులతో అది సాధ్యం కాదని, వాళ్లు కమిషన్ వచ్చే పనులు మాత్రమే చేస్తారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలోని మంత్రులు అందిన కాడికి దోచుకుంటూనే ఉన్నారని, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్‌ని సమూలంగా నాశనం చేశారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్‌తో పెద్ద ఆసాములే కాదు సామాన్య జనం కూడా లాభపడతారని తెలిపారు.

రేపు కోస్గిలో రైతు నిరసన దీక్ష

- హాజరుకానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్నం పిలుపు

మద్దూర్ (కొత్తపల్లి) ఫిబ్రవరి 8 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో రైతుల నిరసన దీక్ష-బహిరంగసభ నిర్వహిస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, సబితాఇంద్రారెడ్డి హాజరుకానున్నట్టు పేర్కొన్నారు. శనివారం ఆయన నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం నిడ్జింత గ్రామంలో మీడియాతో మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రైతులు అడుగడుగునా మోసపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గత నెల 26న కోస్గి మండలం చంద్రవంచలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి నాలుగు సంక్షేమ పథకాలకు అంకురార్పణ చేస్తున్నట్టు ప్రకటించినా నేటికీ ఏ ఒక్క పథకాన్ని సంపూర్ణంగా అందించిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో రైతులను ఆదుకునేందుకు కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ రైతుబంధు డబ్బులను వారి ఖాతాల్లో జమ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.2,500 చెల్లిస్తామని హామీ ఇచ్చినా ఊసే లేకుండా పోయిందని మండిపడ్డారు. మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. 10న కోస్గిలో నిర్వహించే దీక్ష-బహిరంగసభ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

PEDDA KARMA
In loving memory of

Smt. Enakonda Laxmi
DOB 09-09-1961 | DOD 30-01-2025
On Sunday, Feb. 9, 2025 @ 1:00 PM Onwards
Shri Mahalaxmi Farms, Gouraram, Opp. to "Kaveri Seeds"
Forever in the hearts of
Enakonda Chandra Reddy (Husband)
Prathiba, Pranitha (Daughters)
Prashanth (Son-in-law)
Pranshu, Pramiti, Akshitha, Bhavik (Grandchildren)
Management of
SAB PRIVATE LIMITED

దేశంలో కాంగ్రెస్ ఖతం

- స్థానిక ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్సే
- బీఆర్ఎస్ హయాంలో దరఖాస్తులు లేకుండానే పథకాల అమలు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూరులో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు, ఫిబ్రవరి 8 : దేశంలో కాంగ్రెస్ పని ఖతమైందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మొన్న మహారాష్ట్ర, ఇవాళ ఢిల్లీలో కాంగ్రెస్‌ను ప్రజలు పట్టించుకోలేదని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని జోస్యం చెప్పారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరులోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో దరఖాస్తులు లేకుండా పథకాలను అమలు చేశామని, కానీ, ఇప్పుడు ప్రతి పథకానికి మీసేవలో దరఖాస్తుల పేరిట గందరగోళంలో పడేస్తున్నారని మండిపడ్డారు.

కనుమరుగవుతున్న కాంగ్రెస్

- హామీలు నెరవేర్చకపోవడంతో హస్తం నేతలపై ప్రజాగ్రహం
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పక్కన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 8: అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఖతమవుతున్నదని స్థానిక సంస్థల ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇతర పార్టీల ఓట్లను చీల్చి బీజేపీ విజయానికి పరోక్షంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తున్నదన్నారు. కుల గణన పేరుతో బీసీల మోసం చేసిన సీఎం, ఎస్సీ వర్గీకరణ అంటూ మాల, మాదిగల మధ్య చిచ్చుపెడుతున్నాడని విమర్శించారు. వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ చేపట్టిన 'లక్ష డప్పులు- వేల గొంతుల'కు బీఆర్ఎస్, ఇతర పార్టీలు మద్దతు ఇస్తున్నాయనే ఉద్దేశంతోనే వర్గీకరణ చేస్తున్నట్టు ప్రకటించారని ఎద్దేవా చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో రాక్షస పాలన నడుస్తున్నదని చెప్పారు. ఇదే చివరి ఎన్నికలు అని కేసీఆర్‌ను వేడుకొని బీఆర్ఎస్‌తో గెలిచి, కూతురు కోసం ఆత్మాభిమానాన్ని కాంగ్రెస్‌కు కడియం శ్రీహరి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మరికొద్ది రోజుల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉప ఎన్నికలు వస్తాయని, బీఆర్ఎస్ నుంచి మాజీ ఎమ్మెల్యే రాజయ్యను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవడానికి నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

మనోజ్‌రెడ్డిని విడిపించాలి : మాజీ ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి కేఎంఆర్ చానల్‌లో కడియానికి వ్యతిరేకంగా వార్తలు పెట్టినందుకు కక్షపూరితంగా కేసులు పెట్టించారని మాజీ ఎమ్మెల్యే రాజయ్య విమర్శించారు. 14 నెలల పాలనలో కడియం ఏడు గురిపై అక్రమ కేసులు పెట్టించారన్నారు. బేషరతుగా మనోజ్‌రెడ్డిని విడిపించాలని డిమాండ్ చేశారు.

కోట్యాణయస్వా
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను
★రెడ్డి:28 Yrs, 6'2", MS, SWE, USA,160K P/A గల వరుడికి వధువు కావలెను. 9248064777
★రెడ్డి:30 Yrs, 5'10", B.Tech, MS, SWE, USA, 100K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
★రెడ్డి:30 Yrs, 5'8", MS, SWE, USA, 200 K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★రెడ్డి:29 Yrs, 6 Ft, MBBS, MS, Doctor గల వరుడికి MBBS చేసిన Doctor వధువు కావలెను. 9030315599
★రెడ్డి:30 Yrs, 5'5", MBBS, MS, Doctor వరుడికి MBBS చేసిన Doctor వధువు కావలెను. 9010051444
★రెడ్డి:30 Yrs, 5'10", B.Tech, MBA (UK) Sr, SWE, 40 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★రెడ్డి: 33 Yrs, 5'6', B.Tech, SWE, 30 Lakhs P/A, తగిన గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★ రెడ్డి:29 Yrs, 5'8", BE, MS (IT), Analyst, Australia, 80K P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599
★రెడ్డి:28 Yrs, 5'9", M.Tech, SWE, 15 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 7207930999
★రెడ్డి: 31 Yrs, 5'10", B.Tech, SWE, 23 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777

వరుడు కావలెను
★రెడ్డి:26 Yrs, 5'3", BE, MS, SWE, USA, 100 K P/A గల వధువుకి వరుడు కావలెను. 9248064777
★రెడ్డి:28 Yrs, 5'6", B.Tech, MS, SWE, USA, 100K P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999
★రెడ్డి: 30 Yrs, 5'4", B.Tech., SWE, USA, 200K P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★రెడ్డి:31 Yrs, 5'7", B.Tech, SWE, 30 Lakhs P/A గల వధువుకు వరుడు కావలెను. 9030315599
★రెడ్డి:29 Yrs, 4'4", B.E., MBA, SWE, 35 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
★రెడ్డి:28 Yrs, 5'3", MBBS, MD, Doctor వధువుకు MBBS, MD చేసిన Doctor వరుడు కావలెను. 9010051444
★రెడ్డి:31 Yrs, 5'3", MBBS, MD, Doctor గల వధువుకు MBBS, MD చేసిన Doctor వరుడు కావలెను. 9701960229
★రెడ్డి: 29 Yrs, 5'7", MS, CANADA, SWE, 100K P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★రెడ్డి: 31 Yrs, 5'7", PG, SWE, CANADA, 2 Lakhs P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444
★రెడ్డి: 28 Yrs, 5'3", M.Tech, SWE, 5.5 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

10న 'ప్రాదేశిక' ఓటరు జాబితాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నమస్తేతెలంగాణ): స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్న రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 10న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటరు జాబితాలను వెల్లడించనున్నది. జిల్లా, మండల పరిషత్‌లలో ఈ జాబితాలను పరిశీలన కోసం అందుబాటులో ఉంచాలని అధికారులు ఆదేశాలు జారీచేశారు. 11న అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల కమిషనర్ సమావేశం కానున్నారు. అదేరోజు పోలింగ్‌స్టేషన్లను గుర్తించి ముసాయిదా జాబితాను విడుదల చేయాలని నిర్దేశించారు. 13న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, 15న పోలింగ్‌స్టేషన్ల ఫైనల్ జాబితా ప్రకటించనున్నారు.

ఎన్నికల సంఘానికి ఇంటర్ బోర్డు లేఖ

- ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని వినతి

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నమస్తే, తెలంగాణ): ఇంటర్ కళాశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని పంచాయతీ ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని ఇంటర్‌బోర్డు ఎన్నికల సంఘాన్ని కోరింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు డైరెక్టర్ క్రిష్ణ ఆదిత్య, రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదినికి లేఖను రాశారు. ఇదిలా ఉండగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. మార్చి 5వ తేదీ నుంచి 22 వరకు వార్షిక పరీక్షలు కూడా జరగనున్నాయి. మరోవైపు రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల సంఘం రంగం సిద్ధం చేస్తుంది.

పీజీ లాసెట్ సిలబస్‌లో స్వల్పమార్పులు

- కొత్తగా ఫ్యామిలీ లాను చేర్చిన అధికారులు
- 25న నోటిఫికేషన్ విడుదల... మార్చి 1 నుంచి దరఖాస్తులు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నమస్తే, తెలంగాణ): ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పీజీ లాసెట్ సిలబస్‌లో అధికారులు స్వల్పమార్పులు చేసి, కొత్తగా ఫ్యామిలీ లాను చేర్చారు. అంటే ఎల్ఎల్ఎం కోర్సుల్లో అడ్మిషన్లు పొందాలనుకునే వారు ఇప్పుడు ఫ్యామిలీ లా పాఠ్యాంశాలను చదవాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన లా, పీజీ లాసెట్ కమిటీ సమావేశంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిలబస్‌ను ఆమోదించి, షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈనెల 25న షెడ్యూల్ విడుదల కానుండగా, మార్చి 1 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. లాసెట్ పరీక్షను జూన్ 6న నిర్వహించనున్న విషయం తెలిసిందే.

లా, పీజీ లాసెట్ షెడ్యూల్

నోటిఫికేషన్ విడుదల	25-2-2025
ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం	01-03-2025
దరఖాస్తుల సమర్పణకు తుది గడువు	15-04-2025
ఆలస్య రుసుముతో తుది గడువు	25-05-2025
లాసెట్ పరీక్షలు	06-06-2025
పరీక్షల షెడ్యూల్	
మూడేండ్ల లా మొదటి సెషన్	ఉదయం 9:30 నుంచి 11:00 గంటలు
రెండో సెషన్	మధ్యాహ్నం 12:30 నుంచి 2:00గంటలు
ఐదేండ్ల లా, ఎల్ఎల్ఎం	సాయంత్రం 4 నుంచి 5:30గంటల వరకు

ప్రభుత్వ దవాఖానాలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులు

చెన్నూర్‌లో ప్రబలుతున్న డయేరియా

- వారం రోజుల్లో 87 మందికి అస్వస్థత

మంచిర్యాల, ఫిబ్రవరి 8(నమస్తే తెలంగాణ ప్రతినిధి): మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గ కేంద్రంలో డయేరియా ప్రబలుతున్నది. వాంతులు, విరేచనలతో బాధపడుతూ వారం రోజుల్లో 87 మంది ప్రభుత్వ దవాఖానకు వచ్చారు. చెన్నూర్ సంప్‌హౌజ్ దగ్గర పిల్టర్ బెడ్ లేకపోవడంతోనే నీరు కలుషితమై, డయేరియా వచ్చిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. డయేరియాను అదుపులోకి తీసుకోవటానికి చర్యలు తీసుకుంటున్నామని డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్ తెలిపారు.

కెమిస్ట్రీ విద్యార్థులకు ఫార్మా పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్

- బీడీఎంపతో ఉన్నత విద్యామండలి ఒప్పందం

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నమస్తే, తెలంగాణ): కెమిస్ట్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కల్పించేందుకు బల్క్ డ్రగ్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (బీడీఎంఏ)తో తెలంగాణ ఉన్నత విద్యామండలి శనివారం ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఇరు సంస్థలు ఒప్పంద పత్రాలు మార్చుకున్నాయి. దీంతో కెమిస్ట్రీతో పాటు ఫార్మసీ, కెమికల్, మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సుల్లోని విద్యార్థులకు ఇంటర్న్‌షిప్స్, ఉద్యోగాలు కల్పించనున్నారు. విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, బీడీఎంఏ అధ్యక్షుడు ఆర్కే అగర్వాల్ పాల్గొన్నారు.

బీజేపీ రక్షకుడు రాహుల్!

బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): బీజేపీని రక్షించేందుకే కాంగ్రెస్ పనిచేస్తున్నదని ఢిల్లీ ఎన్నికల ఫలితాలు మరోసారి రుజువు చేశాయని రెడ్కో మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రాహుల్‌గాంధీ రాజకీయాల్లో ఉన్నన్ని రోజులు బీజేపీ గెలుస్తూనే ఉంటుందని ఎద్దేవాచేశారు. ఢిల్లీలో బీజేపీ గెలుపు కోసం శ్రమించిన కాంగ్రెస్ పార్టీకి మోదీ ధన్యవాదాలు తెలుపాలని సూచించారు. తెలంగాణ ప్రజలను రాహుల్‌గాంధీ కుటుంబం మోసం చేసిందని, ఎన్నికలప్పుడు రాష్ట్రానికి వచ్చి.. హామీలు ఇచ్చారని, ఇప్పుడు వాటిని గాలికొదిలేసి మోసం చేశారని మండిపడ్డారు. గ్యారెంటీల అమలు వైఫల్యం.. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలో కాంగ్రెస్ ఓటమికి కారణమని స్పష్టంచేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలకు రాహుల్‌గాంధీ కుటుంబం క్షమాపణలు చెప్పి ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలను నెరవేర్చాలని డిమాండ్‌చేశారు.

పూల రవీందర్‌కు రెండు సంఘాల మద్దతు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నమస్తే, తెలంగాణ): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పూల రవీందర్‌కు మరో రెండు సంఘాలు మద్దతు తెలిపాయి. నల్లగొండ, వరంగల్, ఖమ్మం నుంచి పోటీ చేస్తున్న ఆయనకు బహుజన టీచర్స్ ఫెడరేషన్ (బీటీఎఫ్), ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ (టీటీఏటీఎస్) మద్దతు ప్రకటించాయి. ఈ మేరకు బీటీఎఫ్ రాష్ట్ర అధ్